వెల్ఫేర్ సెంటర్ అభివృద్ధి చేయండి

◆ 6 ఎకరాలలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలి
◆ మిగిలిన భూమిలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి
◆ సీఎం చంద్రబాబును కోరిన కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరం కాకుమానువారితోటలో గల వెల్ఫేర్ సెంటర్ అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. నగర నడిఒడ్డున సుమారు 14 ఎకరాలలో వెల్ఫేర్ సెంటర్ స్థలం ఉందని, దీనిలో 6 ఎకరాలలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తానని అనాడు సీఎంగా ఉన్న చంద్రబాబు నగర ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ఆ హామీ ఐదున్నర సంవత్సరాలు దాటిన నెరవేరలేదన్నారు. టీడీపీ ప్రభుత్వ అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం సైతం ఆ స్థలంలో తట్ట మట్టి పోయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వెల్ఫేర్ సెంటర్ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్య ంలో వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని శనివారం సీపీఐ నాయకులు స్థానికులతో కలిసి పరిశీలించారు. అనం తరం కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి గుంటూరు జిల్లాతో పాటు సుమారు 10 జిల్లాల నుంచి రోగులు ఆయా వైద్య సేవల కోసం వస్తుంటారని, అయితే వీరికి సరిపడ బెడ్లు, సౌకర్యాలు ఆసుపత్రిలో లేవని, ఈ నేపథ్యంలో ఈ ఆరు ఎకరాలలో నిర్మించా ల్సిన ఆసుపత్రికి ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. అదేవిధంగా నగరంలోని 10 వార్డుల ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం సీపీఐ స్థానికుల భాగస్వామ్యంతో గత రెండు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి కేటాయించిన బడ్జెట్ కాగితాలకే పరిమితమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు తాము తీసుకున్న చర్యలను నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని కోరారు. ఈ ప్రాంతం నుంచి మట్టి తరలించుకు పోయిన విషయంపై సీపీఐ, టీడీపీ ఆధ్వర్యంలో గతంలో ఆందోళనలు చేయడం జరిగిందని, ఆయా ఆందోళనలలో భాగస్వామిగా ఉన్న నేటి తూర్పు ఎమ్మెల్యే నసీర్ కూడా ఈ విషయంపై దృష్టి సారించి వెల్ఫేర్ సెంటర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. రోగులకు, స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు యశ్వంత్(శశి), రావుల అంజిబాబు, సమితి సభ్యులు నూతలపాటి వెంకటేశ్వర్లు, 51వ డివిజన్ కార్యదర్శి ఎస్కే వలి, 50వ డివిజన్ కార్యదర్శి దండు రవీంద్ర, 48వ డివిజన్ కార్యదర్శి విరినేని వెంకటేశ్వరావు, ఆకిటి రామచంద్రుడు, ఏఐఎస్ఎఫ్ నాయకులు బన్నీ, అజయ్, బ్రహ్మయ్య, వెంగయ్య, మోహన్‌రావు, మల్లిఖార్జున్, తాతారావు, బాలాజి పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ-సీడాక్‌ల మధ్య అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీ - బెంగుళూరులోని సీడాక్(సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్ కంప్యూటింగ్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని శనివారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌డీ సుదర్శన్‌తో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన విద్యార్థులకు, అధ్యాపకులకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలలో ప్రత్యేక శిక్షణ లభిస్తుందన్నారు. ఇండస్ట్రీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాక్టికల్‌గా అనుభవాలను కల్పిస్తామన్నారు. సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌డీ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. సీడాక్ సైంటిస్ట్-ఎఫ్.హరిబాబు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకోవాలి

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తాను పుట్టి పెరిగిన జన్మభూమి రుణాన్ని ప్రతి ఒక్కరూ తీర్చుకోవాలని, గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లాలోని కాజా గ్రామంలో ఏరువాకోత్సవం-పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ పురావస్తు శాస్త్ర నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, మణిమేల శివశంకర్ సంయుక్తంగా రచించిన 'కాజ గ్రామ చరిత్ర-శాసనాలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో పుట్టి పెరిగి అభివృద్ధి చెంది ఇతర ప్రాంతాలలో నివాసం ఉండే వారందరూ వారి గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రముఖ వాగ్గేయకారులు నారాయణ తీర్థులు, ప్రముఖ పరిశోధకులు తల్లా వజ్ఝల శివశంకర్ శాస్త్రి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు పెద్దకాపులా భాసిల్లిన సింహాద్రి వెంకట రంగారెడ్డి, మార్క్సిస్ట్ ఉద్యమనేత సింహాద్రి శివారెడ్డి లాంటి మహనీయుల పెరుగుదలకు తోడ్పడిన కాజా గ్రామ చరిత్రను పుస్తక రూపంలో తీసుకుని వచ్చిన సింహాద్రి వెంకటరామారెడ్డి కృషిని అభినందించారు. ప్రముఖ పురావస్తు శాస్త్ర నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ కాజ గ్రామం అతి పురాతనమైందని, శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, ఆనంద గోత్రిణులు, విష్ణు కుండీనులు, వెంకీ చాణుక్యులు, వెలనాటి చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, గజపతులు, బ్రిటిష్ పాలనలో కాజ గ్రామం అభివృద్ధి చెందుతూ వచ్చిందని చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, గాదె పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి: ఈ ఏడాది జనవరి 19 తేదీన దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం గురై సుమారు లక్ష బస్తాలు పసుపు పంట అగ్ని ఆహుతి అయ్యాయి. సుమారు 300 మంది రైతులు తమ పసుపును నిలువ చేసుకున్నారు. క్వింటా ధర రూ.12,500 రూపాయల ఉంది. సుమారుగా రూ.120 కోట్ల రూపాయలు ఉంటుంది. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఐక్య కార్యకరణ సమితి కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని సుబ్బయ్యలు మాట్లాడుతూ పసుపు బాధితులకు జరిగిన నష్టం పై అనేక ఆందోళనలు ధర్నాలు రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టామని కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని ఆపి ఓదార్చడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి చెల్లించలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్ర ఐటీ మానవ వన రుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు శనివారం పసుపు రైతుల ఐక్యకార్య చరణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం చేయడం జరిగింది. కార్యక్రమంలో గుళ్ళపల్లి పాల్గొన్నారు.

పాసు పుస్తకము పోయినది

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడు గ్రామం, డోరు నెం.1-43రు కాపురస్తులు **కాసుల కృష్ణయ్య గారి కుమారుడు కాసుల సాంబశివరావు (సెల్: 88868 18952)** అను నేను నా పేరిట గల గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం నందలి భూమికి చెందిన **ఖాతా నెం. 3864** యొక్క పట్టాదారు పాసు పుస్తకము ఒరిజినల్ పెదకాకాని నుండి ఉప్పలపాడు గ్రామమునకు వెళ్ళుచుండగా దారిలో గోళ్ళమూడి గ్రామంలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఎన్నికల హామీల పై దృష్టి సారించిన పెమ్మసాని

■ ఆర్ అండ్ బీ, మున్సిపల్, రైల్వే అధికారులతో పెమ్మసాని తొలి సమావేశం
■ ట్రాఫిక్ సమస్య, ఆగిన వంతెనలు, ఆర్‌యూబీ, ఆర్‌ఓబీ నిర్మాణాలుపై చర్చ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 'గత ఐదేళ్లుగా మూలనపడ్డ ఆర్‌యుబి, ఆర్‌ఓబి, వంతెనలు తదితర ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సంబంధిత శాఖాధికారులకు ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వం బాధ్యత లేకుండా వదిలేసిన పనులన్నింటినీ పూర్తి చేసే బాధ్యత తీసుకోవాలని, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకోవడమే నా లక్ష్యమని అన్నారు. గుంటూరులోని స్థానిక ఇన్స్‌పెక్షన్ బంగ్లాలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సమక్షాన రైల్వే, మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులతో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎన్నికల హామీల్లో భాగంగా పెమ్మసాని శంకర్ విలాస్ ఫ్లైఓవర్, శ్యామల నగర్, ఇన్నర్ రింగ్ రోడ్డు వంటి పలు నగం ఆగిన వంతెనలు ట్రాఫిక్ సమస్యలపై హామీలు ఇచ్చారు. ప్రస్తుత సమావేశంలో పై ప్రాంతాల్లోని సమస్యలతో పాటు గుజ్జనగుండ్ల-పేరేచర్ల రోడ్డు ఆర్‌ఓబి, సీతానగరం గేటు, సంజీవయ్య నగర్, నెహ్రూ నగర్, పెదకాకానీ యార్డ్‌తో పాటు పలు రహదారుల నిర్మాణాలు, రోడ్ల విస్తరణ ట్రాఫిక్ సమస్యల నియంత్రణ తదితర అంశాలపై పెమ్మసాని చర్చించారు.

ఓట్లు రావని వదిలేసిన జగన్ : సమావేశం అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 'ప్రజలకు ఉపయోగపడే ప్రజా సౌకర్యం రవాణా మార్గం ట్రైన్లు వంతెనలు తదితర అంశాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. వ్యక్తిగతంగా ఉపయోగపడే పనులు చేయడం వల్ల ఓట్లు రావని నమ్మిన జగన్ ప్రభుత్వం ప్రజలను, ప్రజా సౌకర్యాలను విస్మరించింది. గుంటూరులో ప్రస్తుతం ఆగిన పలు రైల్వే వంతెనలు ఆర్‌యుబి, ఆర్‌ఓబి వంటి పనులకు సుమారు 2000 కోట్లకు పైగా నిధులు సమకూర్చాల్సిన అవసరం ఉంది. వాటిలో కొన్ని డీపీఆర్లు కూడా సిద్ధమయ్యాయి. అయితే ఉన్నత స్థాయికి వెళ్లిన ఫైల్ ఏయే స్థాయిలో ఎక్కడెక్కడ ఆదాయం తెలుసుకొని పనులు పూర్తిచేసే బాధ్యత తీసుకున్నాం. ప్రాజెక్టులకు విధానాలు నిధులు స్థానిక సంస్థల ప్రాముఖ్యతలను బట్టి కలిసి పని చేయాలి.

మంగళగిరిలో కేటుగాళ్లు!

▶ ఒంటరి మహిళలే టార్గెట్ ; ▶ ఎంఎస్ఎస్ నగర్‌లో వృద్ధ మహిళ మెడలో చైన్

విశాలాంధ్ర-మంగళగిరి : నిత్యం మోసాలు, దొంగతనాలతో మంగళగిరి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత మూడు రోజులుగా వివిధ ప్రదేశాలలో చిల్లర దుకాణాలు, వాహనాలు, చైన్ స్నాచింగ్ చేస్తున్న ఘరానా కేటుగాళ్లు ముఖ్యంగా ఒంటరి మహిళలే టార్గెట్‌గా దొంగతనాలకు పాల్పడుతున్నారు. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రోడ్డు ప్రక్కన మామిడికాయలు అమ్ముకునే వ్యాపారి వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి మీ నెంబర్‌కు ఫోన్ పే చేస్తాను డబ్బులు ఇవ్వాలని కోరగా నాలుగు వేలు తీసుకొని తన ఫ్రెండ్‌కి ఎవరికో రూ.4 వేలు ఫోన్ పే చేసిన దానిని చూపించి గుర్తుతెలియని వ్యక్తి వెళ్లిపోయాడు. తన ఫోన్ పేకి డబ్బులు రాకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన చిరు వ్యాపారి వెంటనే పోలీసులను ఆశ్రయించారు. శనివారం ఉదయం మంగళగిరి ఎంఎస్ఎస్ నగర్‌లో నెంబర్ ప్లేట్‌లేని ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు చాకచక్యంగా మహిళ మెడలో ఉన్న వస్తువును దొంగలించి పారిపోయాడు. గత మూడు రోజులుగా వివిధ ప్రాంతాలలో రోడ్డు పక్కన చిల్లర వ్యాపారస్తులు, ఒంటరి మహిళలనే టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్, దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి : గళ్ళా మాధవి

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో బీసీలను గౌరవించి, అందలం ఎక్కించేది చంద్రబాబు మాత్రమేనని, ఇందుకు అయ్యన్నపాత్రుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడులకు కీలక పదవులను కట్టబెట్టి బీసీల గౌరవాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుదేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 2వ రోజు అసెంబ్లీ సమావేశాలకు గళ్ళా మాధవి హాజరయ్యారు. స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్న పాత్రుడును గళ్ళా మాధవి సభలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ తొలిసారిగా సభలో అడుగుపెట్టిన తనలాంటి వారికి అధ్యక్ష స్థానంలో కూర్చున్న అయ్యన్న పాత్రుడు రాజకీయ అనుభవం మార్గదర్శకంగా పనిచేస్తుందని, తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఎన్టీఆర్ కేబినెట్‌లోనూ మంత్రిగా పనిచేశారు. 7 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసారని గళ్ళా మాధవి కొనియాడారు.

ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన

■ తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశం

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి నియోజక వర్గ ప్రజలకోసం మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళగిరి ప్రజల కోసం నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి యువనేతకు సమ స్యలు చెప్పుకుంటున్నారు. తెల్లవారుజాము నుంచే ఉండవల్లిలోనే చంద్రబాబు నాయుడు నివాసం వద్ద పెద్దఎత్తున జనం బారులు తీరుతున్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజలు నేరుగా లోకేష్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలనుంచి వస్తున్న స్పందన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భావిస్తు న్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఎంతమంది వచ్చినా ఓపిగ్గా వారి నుంచి వినతులు స్వీకరిస్తూ యువనేత లోకేష్ భరోసా ఇస్తున్నారు. తమదృష్టికి సమస్య లను సంబంధిత శాఖలకు పంపి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశా లిస్తున్నారు. శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పెద్దఎత్తున వినతులు వచ్చాయి.

24న జీఎంసీలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజల నుంచి అందే ఫిర్యాదులు, అర్జీలు స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడర్స్ల్ సిస్టం.. పీజీఆర్ఎస్)ని ఈ నెల 24న తేదిన జీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం తెలిపారు. పీజీఆర్ఎస్ ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందని, కార్యక్రమంలో నగరపాలక సంస్థ వివిధ విభాగాధిపతులు, అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజలు తమ స్థానిక సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు, ఫిర్యాదులను అందించవచ్చని, వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైసీపీ కార్యాలయం కూల్చివేత కక్ష సాధింపు కాదు : జంగాల సాంబశివరావు

విశాలాంధ్ర-తాడేపల్లి: వైసీపీ పార్టీ ఆఫీస్ కూల్చివేత కక్ష సాధింపు కాదని టీడీపీ తాడేపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడారు. అమరావతి రాజధానిని నాశనం చేసే కుట్రని ప్రభుత్వం బగ్నం చేసిందని అన్నారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో మీరు కట్టే ఆఫీసు పైన సీడ్ ఆక్సిస్ రోడ్డు నుండి హైవే కి రైల్వే ఫ్లై ఓవర్ వుందని మాస్టర్ ప్లాన్ మార్చవద్దు అని కోర్టు స్టే ఇచ్చిందని కానీ వైఎస్ఆర్సీపీ అఫిస్ మాస్టర్ ప్లాన్‌లో ఫ్లై ఓవర్ కింద కడుతున్నారని అన్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్ నీ నాశనం చేయాలనే చెడు ఉద్దేశ్యం లేక పోతే వైస్సార్సీపీ ప్రభుత్వం వేరే చోట ప్రభుత్వ స్థలములు చాల వున్నాయని అక్కడ కేటాయించు కోవచ్చునని లేదా కొని కట్టు కోవచ్చుని అన్నారు. ఇరిగేషన్ కాలవ కట్ట స్థలము మీరు తీసుకొనుటకు అధికారము వుంటే ఉండవల్లి అంబేద్కర్ నగర్ కట్ట మీద ఇళ్లకి, వర్క్ షాప్ దగ్గర ఉండవల్లి సెంటర్‌లో ఇళ్లకు స్థలాలు పట్టాలు ఇవ్వటానికి ఎన్‌ఓసిలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం త్వరగా మీ కుట్రను గమనించి నిర్వీర్యం చేసిందని అన్నారు. ఇందులో ఎలాంటి కక్ష సాధింపు లేదని అన్నారు.

ఉమా శంకర్‌కు 'లెజెండ్స్ ఆఫ్ గైనకాలజీ అప్రిషియేషన్ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళల ఆరోగ్య అభివృద్ధికి చేసిన కృషికి..వారికి అందించిన సేవలకు గాను డాక్టర్ ఉమా శంకర్‌కు 'లెజెండ్స్ ఆఫ్ గైనకాలజీ అప్రిషియేషన్ అవార్డు వరించింది. కోల్‌కతాలో శనివారం జరిగిన ఈ అవార్డునుFogsi నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సునీత తండూల్ వర్కర్ చేతుల మీదుగా డాక్టర్ ఉమా శంకర్ అందుకున్నారు. ఈ సైంటిఫిక్ సదస్సు లో మాజీ Fogsi ప్రెసిడెంట్ డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ రిషికేష్ పై, బెంగాల్ ఓబీజీ సొసైటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ పాల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

స్కానింగ్ సెంటర్లను తనిఖీ

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు : ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అయ్యే కొత్త స్కానింగ్ సెంటర్స్, రెన్యువల్ స్కానింగ్ సెంటర్లను తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు సందర్శించి తనిఖీ చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 283 గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, వాటిలో నాలుగు రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోసం, 12 మాడిఫికేషన్ కోసం, రెండు క్యాన్సిలేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. మేల్, ఫిమేల్ రేషియో(1000 : 952) ఎక్కువగా నమోదు అయిన తెనాలి డివిజన్‌లోని 25 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని, కాని సదరు ఆపరేషన్‌లో ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ కాలేదని డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓ ఐద్వా తరపున ఎల్.అరుణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరుమలరావుకు పాతూరి అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి డీజీపీ కార్యాలయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలసి బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జ్ పాతూరి నాగ భూషణం శనివారం డీజీపీ ద్వారకా తిరుమల రావును మర్యాదపూర్వకంగా కలిశారు. డీజీపీ ద్వారకా తిరుమలరావును పాతూరి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లాల్ వజీర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ రాష్ట్ర సచివాలయంలో న్యాయశాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్‌ను రాష్ట్ర టీడీపీ మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్.లాల్ వజీర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఆదాం షఫీ, సుభాని, ఆడిటర్, నాగూరు, షేక్ సైదావలి, ముస్లిం నూర్‌బాషాలు ఉన్నారు.

హోప్‌విన్ హాస్పిటల్స్ వైద్య సేవలుపై 'వెబ్‌సైట్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హోప్‌విన్ హాస్పిటల్స్ అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలు గురించి ప్రజలకు మరింత చేరువ చేసేందుకు https:// hopew inhospitals.in/ అనే వెబ్‌సైట్‌ను ప్రారంభిం చినట్లు హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా తెలిపారు. ఈ మేరకు శనివారం గుంటూరు వారి తోట 7వ లైన్‌లో ఉన్న హోప్‌విన్ హాస్పిటల్స్ ప్రాంగణం నందు హోప్‌విన్ హాస్పిటల్స్ ఫౌండర్, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, హాస్పిటల్ డాక్టర్స్ నడుమ డాక్టర్ షమ సుల్తాన వెబ్‌సైట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తాన ఈ వెబ్‌సైట్ నందు పొందుపరిచిన వివరాలను వెల్లడించారు. యువ నారిస్ హెల్త్ కేర్ గురించి..హోప్‌విన్ హాస్పిటల్స్.. స్త్రీల ప్రసూతి.. హోప్ ఫర్టైల్ గురించి పూర్తి సమగ్ర సమాచారం ఈ వెబ్‌సైట్ నందు పొందుపరిచినట్లు తెలిపారు. అలాగే అపాయింటిమెంట్స్, సలహాలు, సూచనలు ఈ వెబ్‌సైట్ నుంచి స్వీకరిస్తామని ఆమె పేర్కొన్నారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నానుడితో ఒక్క రూపాయి కూడా ఖర్చు లేని విధంగా రూపొందించిన ఈ వెబ్‌సైట్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ షమ సుల్తాన కోరారు. కార్యక్రమంలో హాస్పటల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమలపై ఎంటమలాజికల్ సర్వే

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పట్టణం ఇందిరా యానాది కాలనీలో గుంటూరు జోనల్ మలేరియా కార్యాలయం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ గొల్ల వీర్రాజు ఆధ్వర్యంలో ఎంటమలాజికల్ సర్వే కార్యక్రమం శనివారం జరిగింది. మలే రియా ఫైలేరియా యూనిట్ల సహకారంతో దోమల రకాల తెలుసుకొని వాటిపై అధ్యయనం చేసి దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులైన మలేరి యా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు, బోదకాలు, జికా వైరస్ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, అందె బాలచంద్రమౌళి, శ్రీకంఠ ఉమాకాంత్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో ఏరువాక

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: వట్టి చెరుకూరు మండల పరిధిలోని చమళ్ళమూడిలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి విఠల్ రెడ్డి రైతులతో కలిసి చమళ్ళములో ఏరువాకా సాగారు. ఈ సందర్భంగా కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీతో విత్తనాలు అందజేయాలని, కల్తీ లేని పురుగుమందులు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జిల్లి వాగులో పూడిక తీసి బాగు చేయాలని, దీని వలన కొన్ని వేల ఎకరాలు సాగు భూమి అవుతుందని అన్నారు. విటల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 2000 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని, అధికారులు స్పందించి వాగులు, కాలవల్లో పూడిక తీసి సంబంధిత పొలాలు ముంపునకు కాకుండా చూడాలని ఆయన కోరారు. రైతులు ట్రాక్టర్లకు, కొబ్బరికాయ కొట్టి ఏరువాక సాగేరు. ఈ కార్యక్రమంలో అరికపూడి పాపారావు, మదమంచి కిరణ్, అరికపూడి రాజేష్ , ఎడపల్లి హనుమంతరావు, అరికపూడి వెంకట్రావు, కానూరి రామారావు, అయినంపూడి సత్యనారాయణ, బేతపూడి సాంబయ్య , మదమంచి రవి పలువురు రైతులు పాల్గొన్నారు.

సమర్ధత-నిజాయితీకి పట్టం కట్టిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్రానికి చెందిన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు బీసీ యువనేత కింజరపు రామ్మోహన్ నాయుడును కేంద్ర మంత్రిగా నియమించుటలోను, ఐఏఎస్, ఐపీఎస్ అధికారు లను పాలనా రంగంలోని, ఉన్నతోద్యోగుల నియామకాలలో సమర్థత-నిజాయితీలకు పట్టంగట్టి, సామాజిక న్యాయాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటించారని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి మండలి నియామకంలో ప్రాధాన్యత గల శాఖలను ఇవ్వడం లోను, ఐఏఎస్, ఐపీఎస్‌లను పాలనా రంగంలో ప్రాధాన్యతగల శాఖలకు ఉన్నతోద్యోగులుగా నియమిం చడంలోనూ, బలహీనవర్గాలైన బీసీల జనాభా దామాషా మేరకు పదవులను, అవకాశాలన్నిం టినీ కల్పించడం ద్వారా నిజమైన సామాజిక న్యాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందించారని కేసన కొనియాడారు. ప్రజలందరికీ సామాజిక న్యాయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని శంకరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

Protium ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది) నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి)

బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

బహిరంగ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3(1) కింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ , 2002 యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసుకు ప్రత్యామ్నాయ సేవ

దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇక మీదట "ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్" గా చదువుకొనునది) నుంచి పొందిన రుణ సౌకర్యాలను తిరిగి చెల్లించుటలో విఫలమవడంతో ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క రుణ సౌకర్యాన్ని ఎన్‌బీఎఫ్‌సీ యొక్క పుస్తకాలలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనదని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమైనది. ఆ తర్వాత సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత డిమాండ్ నోటీసు/లలో పేర్కొన్న మొత్తాలను ఒప్పంద రేటు ప్రకారం కింద పేర్కొన్న మొత్తంపై భవిష్యత్తు వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో చెల్లించాలని పిలుపునిస్తూ ఎన్‌బీఎఫ్‌సి ఈ కింద పేర్కొన్న సంబంధిత రుణగ్రహీతకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసీ చట్టం) కింద డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్, 2002 (సర్ఫేసీ రూల్స్)లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా మేము నోటీసు అందించడమైనది.

లోన్ అకౌంట్ నంబరు మరియు రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు, చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ	కింద తేదీ నాటికి మొత్తం బకాయిలు (ఐఎస్ఆర్) *
లోన్ అకౌంట్ నంబరు- GS032LAP1327357,, 1. సత్యసాయి మెటల్ స్టోర్స్ (రుణగ్రహీత) 2. సత్యవాతి బూరెల్లె 3. బూరెల్ల ఆకాష్‌కుమార్ 4. బూరెల్ల యువరత్నసాగర్ (సహ- రుణగ్రహీత) చిరునామా: డోర్ నం. 248 19, బ్రాహ్మణ వీధి, పొన్నూరు, గుంటూరు, పొన్నూరు, ఆంధ్రప్రదేశ్-522124. మరియు డోర్ నం.24-8-19, డి.నం.24, అసెస్‌మెంట్ నం.14057, పొన్నూరు టౌన్, పొన్నూరు మున్సిపాలిటీ, ఆంధ్రప్రదేశ్-522549 నందు కూడా.	19 జూన్ 2024 ఎన్‌పిఏ తేదీ: 3-జూన్-2024	జూన్ 12, 2024 నాటికి రూ.5128859.11/- (యాభై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే)
హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు: గుంటూరు జిల్లా, పిన్ కోడ్: 522 124, పొన్నూరు ఎస్.ఆర్.ఓ పరిధులు, పొన్నూరు మున్సిపాలిటీ ఎస్.నం.380/5లో ఉన్న రెవిన్యూ వార్డ్ నం.15, పన్ను రశీదు ప్రకారం డి.నం.24లో 119 చదరపు గజాలు లేదా 99.499 చదరపు మీటర్ల విస్తీర్ణంలో డోర్ నం. 24-8-19, అసెస్‌మెంట్ నం.1025002849 ఆధారంగా నిర్మించిన జి+2 అంతస్తులు కలిగియున్న ఆర్.సి.సి. పైకప్పు నివాసిత భవనం. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు-17.0 అ.లు., దక్షిణం: ఈ ఆస్తి మరియు గంజాం పద్మావతి ఆస్తి మధ్య ఉమ్మడి గోడ-63.0 అ.లు. పడమర: మున్సిపల్ రోడ్డు-17.0 అ.లు.,ఉత్తరం: మున్సిపల్ రోడ్డు-63.0 అ.లు.		

జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసులలో ప్రత్యేకంగా పేర్కొన్న బకాయి మొత్తాన్ని తదుపరి వడ్డీ మరియు దానిపై వ్యయాలు, ఛార్జీలు, ఖర్చులు మొదలైనవాటితో కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మాకు చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు మేము పిలుపునివ్వడమైంది. అలా చేయడంలో విఫలమైతే, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు స్వాధీనం చేసుకోడానికి మాత్రమే పరిమితం కాని వర్తించే నియమాల ప్రకారం మరియు చెప్పబడిన రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుదు(లు)/లీగల్ రిప్రజెంటేటివ్(ల) యొక్క రిస్క్‌పై మీ సొంత ఖర్చులు మరియు పర్యవసానాలతో [illegible]

ప్రదేశం: గుంటూరు, ఏపీ, తేదీ:23-06-2024 | ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, (అధీకృతఅధికారి)

బహిరంగ ప్రకటన

మా క్లయింటు దేవభక్తుని **హర్షవర్ధన్, తండ్రి దేవభక్తుని రామకోటయ్య (లేట్)**, గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామం, డోర్. నెం. 3-272/2 గారి నుండి సంజాయిషీ పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

పూట్ల రవి కుమార్, తండ్రి (లేట్) పూట్ల జగన్మోహనరావు గారి వలన మంగళగిరి మండలం, చినకాకాని గ్రామ పరిధిలో గల సర్వే **నెం. 284/1, 284/3 నెంబర్లలో గల ఆస్తి దిః 04-11-2004వ తేదీన** శ్రీ మంగళగిరి సబ్ రిజిష్టరు వారి ఆఫీసు నందు రిజిష్టరు కాబడిన దాక్యుమెంట్ **నెం.బి.కె. 3/135/2004** రిజిష్టరు వీలునామా ద్వారా సంక్రమించబడిన ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తి **అయిటం నెం.1**ను తదాది నుండి నేటి వరకు **పూట్ల రవి కుమార్ గారి** సంపూర్ణ అనుభవ హక్కు భుక్తము మరియు స్వాధీనములో వున్నది. మా క్లయింటు ఈ యొక్క ఆస్తిని కొనుగోలు చేయదలచి సదరు ఆస్తిపై ఎవ్వరికైనా గానీ, ఎటువంటి హక్కువరంగా గానీ లేక ఎటువంటి అభ్యంతరములు ఉన్నాగానీ లిఖితపూర్వకముగా ఆధారములో నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి **15 రోజులలోపు** నదరు అభ్యంతరములను తెలియపర్చవలెను. గడువు తేదీ ముగిసిన పిమ్మట వచ్చిన అభ్యంతరములు మా యొక్క క్లయింటును ఏవిధముగా సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యుడను మరియు బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: అయిటం నెం. 1 : తూర్పు : పంట కాలువ హద్దు, **దక్షిణం:** బ్రహ్మయ్య వగైరాల భూమి హద్దు, **పడమర:** పూట్ల శ్రీరాములు వగైరాల భూమి హద్దు, **ఉత్తరం:** పూట్ల మధన విజయరావు గారి భూమి హద్దు. ఈ సరిహద్దుల మధ్యగల విస్తీర్ణము కలిగిన భూమి య.1-05 సెంట్లు.

Mullapudi Jesus Kiran Dev,
M.B.A., LL.M., PGD FS
Advocate
D.No.7-599C, New Bank Colony
Mangalagiri-522503
Cell: 9440446219

ప్రకటన

నా క్లయింటు, శ్రీ షిర్డీసాయి పార్ బాయిల్డ్ ఎంటర్ ప్రైజెస్, పెదవడ్లపూడి గ్రామము, తరుపున పార్టనర్ తుమ్మల శివకుమార్, తండ్రి: రాఘవరావు పంజాయిషీ మేరకు యిందు మూలముగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

శ్రీ షిర్డీసాయి పార్ బాయిల్డ్ ఎంటర్ ప్రైజెస్, పెదవడ్లపూడి గ్రామము, తరుపున మేనేజింగ్ పార్టనర్ తుమ్మల రాఘవరావు, తండ్రి: సాంబశివరావు గారు ది. 7.7.1997వ శ్రీ మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయములో దస్తావేజు నెం. 2300/1997గు దాఖలా 1వ పుస్తకం, 1189 వాల్యూం, 345 ల 354 పుటలలో మరియు దస్తావేజు నెం. 2301/1997గు దాఖలా 1వ పుస్తకం, 1189 వాల్యూం, 355 ల 368 పుటలలో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజుల రీత్యా పెదవడ్లపూడి గ్రామం డి.నెం. 146/1-యు. 2-27 సెంట్లు, డి.నెం. 147/1-యు.0-14 సెంట్లు, 192/11 పి-యు.0-28 సెంట్లు, వెరశి ఏకఖండ విస్తీర్ణం మింజావలె లో యు.1-43.1/2 సెంట్ల స్థలం [illegible] 11-96గు [illegible] కొండయ్య గారి కుమారుడు [illegible] వద్ద నుండి క్రయం పొంది, నాటి నుండి నేటి వరకు నిర్వివాద, సర్వసంపూర్ణ స్వాధీనహక్కుభుక్తములతో అనుభవిస్తున్నారు. సదరు దస్తావేజుల లింకు దస్తావేజులు- 1)లక్ష్మీబాయమ్మ గారికి ది. 25.8.1993న ఆమె హక్కు గురించి [illegible], 2)లక్ష్మీబాయమ్మ మరణధృవీకరణపత్రం, 3)నారాయణరావు గారి మరణ మరియు 4)కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం పొందుపరచియుండలేదు.

ఒక పార్టనర్ అయిన తుమ్మల [illegible] ది.31.3.2000 న శ్రీ షిర్డీసాయి పార్ బాయిల్డ్ ఎంటర్ ప్రైజెస్, పెదవడ్లపూడి గ్రామము, నుండి విరమణ పొందినారు.

నా క్లయింటు, శ్రీ షిర్డీసాయి పార్ బాయిల్డ్ ఎంటర్ ప్రైజెస్, పెదవడ్లపూడి గ్రామము, నందలి ఒక పార్టనర్ అయిన తుమ్మల శివకుమార్ షెడ్యూలు దాఖలాస్తిని హక్కు విడుదల దస్తావేజు రీత్యా పొందుటకు నిశ్చయించుకున్నారు.

కావున సదరు షెడ్యూలు దాఖలాస్తిపై వారిపెత్య హక్కులు మరి ఏ ఇతర అభ్యంతరములు కలిగి ఉన్నచో ఈ ప్రకటన తేదీ లగాయితు 07 రోజుల వ్యవధి లోపున తగు సాక్ష్యాధార పత్రముల కాపీలతో లిఖితపూర్వకముగా రిజిస్టరు పోస్టులో దిగువ [illegible] దిగువ చిరునామాకు తెలియ జేయవలెను. సదరు గడువు తీరిన [illegible] షెడ్యూలు దాఖలాస్తికి, గల ఐ.డి.ఎఫ్.సి. ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారి వద్ద గల తనఖా మరియు శ్రీ మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయములో లీజు దస్తావేజు నెం. 3853/2010 రీత్యా షెడ్యూలు దాఖలాస్తిలో కొంత భాగమైన 1256 చ.గ.ల లీజు తప్ప, మరి ఏ ఇతర చట్ట ప్రకారము చెల్లదగు [illegible]

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామం తాలూకు, డి.నెం. 146/1-యు. 2-27 సెంట్లు, డి.నెం.147/1-యు.0-14 సెంట్లు, 192/11పి-యు. 0-28 సెంట్లు, వెరశి ఏకఖండ విస్తీర్ణం మింజావలె లో యు. 1-43.1/2 సెంట్లు స్థలమునకు హద్దులు: తూర్పు: శ్రీజయలక్ష్మి రైస్ అండ్ ఆయిల్ మిల్లు, దక్షిణం: ఇతరుల ఆస్తి, పడమర: పి.డబ్ల్యు.డి. కాలువ గట్టు, ఉత్తరము: ఆర్. అండ్ బి. రోడ్డు. ఈ హద్దుల మధ్య కట్టడములు, యావత్ యూటిమెంట్ హక్కులతో సహా.

అడుసుమల్లి హరిబాబు, న్యాయవాది, డోర్ నెం. 43-106/1-49ఎ, ఎ.ఎస్.రాజా రోడ్, ఇందిరానాయక్ నగర్, విజయవాడ-520 015. సెల్ : 94400 96236.

తేది: 22-06-2024
స్థలము : విజయవాడ

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

జీవో నెం.117 రద్దు చేయాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గత ప్రభుత్వం పాఠశాలలు ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించిందని, హైస్కూల్‌లో 3,4,5 తరగతుల విలీనం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఎస్టీయూ ఏరియా కార్యదర్శి వి అక్కయ్య అధ్యక్షతన ప్రాంతీయ శాఖల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు మాట్లాడుతూ విలీనం జీవో నంబర్ 117 ఉపసంహరించు కోవాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు నిర్వహించాలని, ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎస్టీయూ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం లక్షలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో డీఎస్సీకి ఫీజ్ చెల్లించిన వారిని పరిగణించి న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యావ్యవస్థలో మార్పులు చేపట్టాలని కోరారు. ఎస్టీయూ పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వద్దన జయప్రకాష్, మండల అధ్యక్షులు బొంతరవి, ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, యడ్లపాడు మండలం అధ్యక్షులు జీ కోటేశ్వరరావు, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

పత్తాలేని భూసార పరీక్షలు

విశాలాంధ్ర-రెంటచింతల: పంటల సీజన్ సమీపిస్తూ తరచూ చినుకులు పడుతుండడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. వీరికి దిశా నిర్దేశం కల్పించడంలో వ్యవసాయ శాఖ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. సాగుకు ముందుగా భూసార పరీక్షలు చేసి ఫలితాలు చెప్పి సలహాలు, సూచనలు చేయాల్సిన అధికారులు ఆ దిశగా పనిచేయట్లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలంటే భూసార పరీక్షలు ఎంతో కీలకం. ఖరీఫ్ ప్రారంభానికి ముందు భూసార పరీక్షలు చేసి ఫలితాలను సంబంధిత రైతులకు వివరించాలి. ఏ భూమిలో ఏయే పంటలు వేయాలి.. ఎరువులు ఏ మోతాదులో వినియోగించాలనే వివరాలను వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలపాల్సి ఉంది. వైసీపీ ప్రభుత్వంలో ఇందుకు కసరత్తు సాగినా మట్టి నమూనాల పరీక్షల విశ్లేషణలను రైతులకు సకాలంలో ఇవ్వలేకపోయారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రమం తప్పకుండా ప్రతి గ్రామంలో ర్యాండమ్ సర్వే నంబర్లను ఎంపిక చేసి, రైతులకు రాయితీపై జింకు, జిప్సం, పొటాషియం అందించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధానం పాటించటం మానేశారు. దీంతో రైతులు తమ పొలాల్లో ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలో తెలియని పరిస్థితి నెలకొంది. అవసరానికి మించి ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తుండడంతో భూమి సారం కోల్పోతుండడమే గాక రైతులు ఆర్థిక భారానికి గురవుతున్నారు. గతేడాది వేసవిలో ఏడీఏ, ఏవో, వీఏఏలకు సాయిల్ హెల్త్ కార్డుల శిక్షణ ఇచ్చిన తర్వాత మే, జూన్ నెలల్లో మట్టి నమూనాలు సేకరించి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపారు. ప్రత్యక్షంగా సేకరించిన మట్టి నమూనాలు నిర్ణీత సమయంలో ప్రయోగశాలకు వెళ్లినప్పటికీ సంబంధిత సిబ్బందికి ఎన్‌హెచ్‌సి మొబైల్ యాప్ 2023 నవంబర్‌లో ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో రైతులు భూమి వివరాలను ఆన్లైన్ చేసే ప్రక్రియ ఆలస్యమైంది. దీంతో ఇప్పటివరకూ వాటి పరీక్షా ఫలితాలు కార్డు రూపంలో రైతులకు అందలేదు. నేటికీ భూసార పరీక్షల ఫలితాల ఊసే లేకపోవడంతో అగమ్యగోచర స్థితిలో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు.

కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పడాలి

విశాలాంధ్ర- వినుకొండ : సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు వేల్పురి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా అధ్యక్షులు లాయర్ నక్క రమణారావు వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా పాపిశెట్టి సరేష్‌ను నియమించడం జరిగింది. లాయర్ నక్కా రమణరావు మాట్లాడుతూ అందరికి సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం సాధించటం, అవినీతిని అంతం చేయటం, రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ రక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి అందరిని కలుపుకొని పనిచేయాలని అదేవిధంగా పదవిని బాధ్యతగా భావించి కాపుల సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. జిల్లా కాపు నాయకులు ఆశ మనోహర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మా-ఏపీ జ్ఞాపిక

విశాలాంధ్ర-తెనాలి : మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్‌లో సభ్యుడైన విజయచంద్ర విజయనగం జిల్లా, పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యుడుగా గెలుపొందారని మా-ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ బయోపిక్ బాపూజీలో ప్రాముఖ్యం ఉన్న పాత్రలో విజయచంద్ర నటిస్తున్నారని తెలిపారు. మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయచంద్ర మంచి టైమింగ్ ఉన్న ఆర్టిస్ట్ అని కొనియాడారు. ఎమ్మెల్యే విజయచంద్రకు మా-ఎపి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో వెంకీ రావత్, అయినంపూడి రాకేస్ తదితరులు పాల్గొన్నారు.

నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: నేను సర్కార్ బడికి పోతా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల విద్యాశాఖా ధికారి షేక్.మహబూబ్ సుభానీ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రకాశ్‌పంతులు నగర్‌లో నేను బడికి పోతా కార్యక్రమంపై విద్యార్థులు, తల్లీదండ్రులు, గ్రామ పెద్దలు కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె.మేరి, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమిని రైతు మహోత్సవంగా ప్రకటించాలి

రైతు కుటుంబాలను సన్మానించిన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము

విశాలాంధ్ర-నూజెండ్ల: ఏరువాక పౌర్ణమి పండుగ ముగింపు సందర్భంగా మండల ంలోని ఉప్పలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా రైతు కుటుంబాలను దుశ్శాలువ, పూలమాలతో రైతులని శనివారం సన్మానించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమిని రైతు మహోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని, ఆ రోజున ఉత్తమ రైతులను ప్రభుత్వం గుర్తించి రైతులకు అవార్డులు ప్రకటించాలని, జనవరి 26, ఆగస్టు 15వ తేదీన ఉత్తమ అధికారులను గుర్తించి ప్రభుత్వం వారిని ఏ విధంగా గౌరవిస్తుందో ఆ విధంగా రైతులను కూడా ఏరువాక పౌర్ణమి రోజున గుర్తించి ఉత్తమ రైతు అవార్డులను రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల్లో కలెక్టర్ చేతుల మీదగా అందించాలన్నారు. మండల స్థాయిలో బాగా వ్యవసాయం చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించిన రైతులకు ఉత్తమ రైతు అవార్డు ఇచ్చి 25 వేల రూపాయలు నగదు బహు మతి, జిల్లా స్థాయిలో ఉత్తమ రైతుకు లక్ష రూపాయలు ఇచ్చినట్టయితే రైతుల మధ్య పట్టుదల పెరుగుతుందని వ్యవసాయంలో పోటీతత్వం వచ్చి ఎక్కువ దిగుబడి సాధించే విధంగా వ్యవసాయ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి వారిని ప్రోత్సహించినట్లయితే వ్యవసాయం రాబోయే రోజుల్లో ముందుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వమే సబ్సిడీపై ఇవ్వాలని అలాగే రైతులు ఉపయోగించే అన్ని పరికరాలను రైతులకు ప్రభుత్వం 50శాతం రాయితీపై ఇవ్వాలని సకాలంలో రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని, వ్యవసాయంలో మార్పులను ప్రభుత్వం తేవాలని ఇవన్నీ కోరుకు ంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతన్నకు అరుదైన గౌరవం దక్కాలనే సంకల్పంతో ఉప్పల పాడు గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ ముగింపు సందర్భంగా 25మంది రైతు జంటలను సన్మానిం చారు. సంగం లింగారెడ్డి రమణమ్మ దంపతులకు, కృష్ణయ్య గోవిందారెడ్డి తదితర రైతులకు ఘన సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేసినట్టు రాము తెలిపారు.

కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులపై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలోని రైతు భరోసా కేంద్రం 1, 2 వద్ద రెవిన్యూ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులపై గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించారు. హర్టికల్చర్ అసిస్టెంట్ బి.కోటేశ్వరరావు నాయక్, విఆర్వో తగరం కోటేశ్వరరావు మాట్లాడుతూ సీసీఆర్సి కార్డులు కలిగి ఉండటం వల్ల బ్యాంకుల ద్వారా పంట రుణం పొందవచ్చునని, పంట నమోదు, మార్కెటింగ్ సౌకర్యం, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంట అమ్ముకొనే సౌకర్యం, సబ్సిడీపై విత్తనాలు పొందవచ్చునని రైతులకు వారు స్పష్టంచేశారు. కౌలు గుర్తింపు కార్డుల వలన పలు ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. అర్హులైన కౌలు రైతులు గ్రామంలోని ఆర్‌బీకెలోని సంబంధిత అధికారులను సంప్రదించి, సంబంధిత పత్రాలు అందించి రిజిస్ట్రేషన్ చేయించుకుని సీసీఆర్సి కార్డులు పొందాలన్నారు. కార్యక్రమంలో విఆర్వో-2 యు.పద్మావతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాఘవ, రైతులు పాల్గొన్నారు.

ఒలంపిక్ రన్-2024కు విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియం నందు శనివారం 'ఒలంపిక్ రన్-2024' కార్యక్రమం గుంటూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా స్పోర్ట్స్ అధికారి నరసింహారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎస్.సుబ్బా రావులు ఒలంపిక్ జ్యోతి వెలగించి ఒలంపిక్ రన్‌ను ప్రారంబించారు. క్రీడా సంఘం ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొని ఒలంపిక్ డే రన్‌ను ముగించారు. తొలుత జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరెడ్డి, మాజీ అథ్లెటిక్ రాజేశ్వరరావు, వెంకటరెడ్డి, ఇంటర్నేషనల్ క్రికెట్ ప్లేయర్ నాగభైరు రంజిత్, సీనియర్స్ వాకర్స్ జూడో, స్కేటింగ్, సిలంబో, వాలీబాల్ టెన్నిస్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు టీషర్ట్స్, క్యాప్స్ అందజేశారు. వేణుస్ రిసార్ట్స్ మల్లవరం వారు ఈ కార్యక్రమానికి సహకరించారు.

ప్రతిపాదనలు సిద్ధం చేయండి : కలెక్టర్

- ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లలో నిర్మాణ దశలో ఉన్న 5 జాతీయ రహదారులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్‌ను ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని యస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయ రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్ట్, రైల్వే లైను ఏర్పాటు, జలజీవన్ మిషన్, వీవర్స్ షెడ్ల నిర్మాణం పై నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న 5 రహదార్లుకు సంబం ధించి భూసేకరణ, నిధుల లబ్యత అంశములపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో అవసరమైన వాటిపై చర్చించి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రదాన కార్యాలయం నుండి రాష్ట్ర ప్రదాన కార్యాలయం వరకు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధాం చేయాలని సూచించారు. జిల్లాలో ఎత్తి పోతల పథకాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని పూర్తీ స్థాయిలో పనిచేస్తున్నా యనే వివరాలను సేకరించారు. అవసరమైన నిధులు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధముగా జల జీవన్ మిషన్ కార్యక్రమం కింద మంజూరు అయిన 1055 పనులకు గాను ఎన్ని పూర్తీ అయ్యాయి. ఏ దశలో ఉన్నాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం గా పూర్తి చేయాలని, అవసరమైన నిధులు కొరకు ప్రతిపాదనలు త్వరితగతిని సద్దాం చేయాల న్నారు. గుంటూరు-బిబి నగర్ రైల్వే పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి, భూసేకరణ తదితర అంశములపై వివరాలు సేకరించారు. వీవర్స్ షేడ్స్ ఏర్పాటు పై అవసరమైన చర్యలు తీసుకోవా లని సంబందిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్, జిల్లా రెవిన్యు అధికారి వినాయకం, రెవిన్యూ డివిజినల అధికారి సరోజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పల్నాడుతో సభాపతి అయ్యన్నకు ప్రత్యేక అనుబంధం : జీవీ

స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఎన్నిక అనంతరం జీవీ ప్రసంగం

విశాలాంధ్ర- వినుకొండ : ఆంధ్రప్రదేశ్ నూతన సభాపతి అయ్యన్నపాత్రుడికి పల్నాడుతో ప్రత్యేక అనుబంధం ఉందని, ఆ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం తన ప్రమాణస్వీకారం, స్పీకర్‌గా అయ్యన్న బాధ్యతల స్వీకారం సందర్భంగా ఆయనతో తమ అనుబంధాన్ని జీవి గుర్తుచేసుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లవేళలా ప్రజలకు దగ్గరగా ఉంటూ, వారి సమస్యలు సత్వరమే పరిష్కరించేవారని కొనియాడారు. స్పీకర్ ఎన్నిక అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర 16వ శాసనసభకు సభాపతిగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 7సార్లు ఎమ్మెల్యేగా, 16 సంవత్సరాలు మంత్రిగా, ఒకసారి ఎంపీగా పనిచేసి రాష్ట్రాభివృద్ధిలో ఎంతో భాగస్వామ్యం అయ్యారని కొనియాడారు. అయ్యన్నకు ఉన్న అపార అనుభవంతో శాసనసభను గౌరవ సభగా తీర్చిదిద్దుతారని అందరూ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కౌరవ సభగా మార్చారని... తిరిగి గౌరవ సభగా తీర్చిదిద్దుతారని, ఉన్నత ఆశయాలు కలిగిన అయ్యన్న పాత్రుడు లాంటివారు ఈ సభకు అధిపతి కావడం అందరికీ గర్వ కారణమని పేర్కొన్నారు. సభా సంప్రదాయాలు ఉట్టిపడేలా సభను ముందుకు నడిపిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు నడిపిస్తారని, రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడే మంచి మంచి అంశాలను ఇక్కడ చర్చకు వచ్చేలా చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అయ్యన్నతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని, తాను ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అక్కడ ఇన్‌ఛార్జి మంత్రిగా పనిచేశారని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. వినుకొండతో పాటు పల్నాడు ప్రాంతానికి ఆయన అనేకసార్లు వచ్చారన్నారు.చంద్రబాబు నాయకత్వంలో బాగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని, పేదరిక నిర్మూలన చేయాలనే ఉన్నత ఆశయంతో, ధ్యేయంతో సభలోకి అడుగుపెట్టిన సభ్యులు ఉన్నారన్నారు. వారందరి ఆకాంక్షలు నెరవేరే విధంగా అర్థవంతమైన చర్చలు జరుగుతూ ముందుకు వెళ్లాలని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

డయేరియా నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి: అతిసార కేసుల నియంత్రణ చర్యల్లో భాగంగా.. వ్యక్తిగత పరి శుభ్రతపై ప్రజల్లో అవగాహన తప్పనిసరి అని కమిషనర్ నిర్మల్ కుమార్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో సీజనల్‌గా వచ్చే వ్యాధులు, వాటి లక్షణాలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. డయేరియా వంటి వ్యాధులపై నగర ప్రజలందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విరోచనాలు, అధిక వాంతులు, నీరసం అవడం, పొత్తి కడుపు నొప్పి, డీహైడ్రేషన్ (గొంతు ఆరిపో వడం), ఉబ్బరం డయేరియా లక్షణాలని కావున ఎవరు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండా లని తెలియ చేశారు. నివాస గృహాల్లో నిల్వ ఉంచిన నీటిలో, పూల కుండీలలో దోమల లార్వా పెరిగి డెంగ్యూ, మలేరియా వచ్చే ప్రమాదం ఉందని, కావున నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

అక్రమ కట్టడము కూల్చివేశారు

విశాలాంధ్ర-తాడేపల్లి: అక్రమ కట్టడం కట్టి సక్రమం అని చెప్పడం వైసీపీ నేతలకు చెల్లిందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. తాడేపల్లి సీతా నగరం బోట్ యార్డ్ స్థలంలో కూల్చివేసిన వైసీపీ కేంద్ర కార్యాలయం స్థలాన్ని పరిశీలించారు. మాజీ సీఎం జగన్ ట్వీట్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. అప్పటి ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు బోట్ యార్డ్ స్థలంలో రాత్రికి రాత్రి జీవోలు ఇచ్చి పర్మిషన్ ఇచ్చారని, దీనిపై జనసేన ఆరోజే అభ్యంతరం తెలిపిందని, పోరాటం చేసిందన్నారు. కేవలం అధికార దాహంతోనే ప్రభుత్వ స్థలంలో పార్టీ కార్యాలయం కట్టారని, అందుకే ప్రజలు తిరస్ కరించారిని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- వినుకొండ : మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వినుకొండ నియోజకవర్గ కమిటీలి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆద్వర్యం లో శనివారం ఏనుగుపాలెం రోడ్ లోగల ఆర్. ఆర్. ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు లో భాగంగా కేక్ నీ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మానవ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు మాలల పక్షాన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేసి దళిత రత్న మరియు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డులు అందుకొని నేటికీ ప్రతి మండల స్థాయి నాయకులతో నిరంతరం అందుబాటులో ఉండే పోరాటపటిమ కలిగిన జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని రాష్ట్ర కమిటీతో పాటు వినుకొండ నియోజకవర్గ కమిటీ కోరుకుంటూ అందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోంద్రు విజయ్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిని చిన్న, వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి విప్పర్ల విజేంద్రరావు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ధారా ఎర్రయ్య,కొమ్మతోటి కృపారావు, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే వెంకటరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కనమాల అంకారావు, నూజెండ్ల మండల అధ్యక్షులు అందుకూరు గురుమూర్తి బొల్లపల్లి మండల అధ్యక్షులు పిట్టల గోవిందు శావల్యపురం మండలం మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి నూజెండ్ల మండలం ఉపాధ్యక్షులు మాలపాటి భాగ్యరాజు పల్లపాటి భాస్కర్ అంబడిపూడి శ్రీను బిళ్ళ ఇబ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 'మీకోసం' కార్యక్రమం

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని డీఆర్వో పేర్కొన్నారు.

నేను బడికి పోతా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో శనివారం మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నేను బడికి పోతా కార్యక్రమ విద్యార్థిని విద్యార్థులచే పాటి బండ్ల వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం స్కూల్ ప్రధానో పాధ్యా యురాలు సిస్టర్ డి విజయ్ కుమారి మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందనని గుర్తించి వారిని బడిలో చేర్చాలా విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులకు ఆవాహన కల్పించాలని, వారికి ప్రభు త్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించాలన్నారు. 6 నుంచి 14 సంవత్సరాలు లోపు తమ పిల్లల్ని బడికి పంపించాలని ఆమె అన్నారు. ఉపాధ్యాయుడు కాసు నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వం పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమికి సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటిని రప్పించుకునే సదావకాశం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి సంపూర్ణ మద్దతు ఇచ్చారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం లో తమ మాట చెల్లుబాటు అయ్యేవిధంగా రాష్ట్ర ప్రజలు తమకు శక్తి వంతమైన అవకాశాన్ని కల్పించినట్టు చెప్పారు. శాంతి భద్రతలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేవాలయాలు పవిత్ర పుణ్యక్షేత్రాల కలుషితం అయ్యాయని, శివప్రదేశ్‌కు అమరావతి రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ పాలన మొత్తం అశాంతితో గెలిచిందన్నారు. సంపద చిక్కిపోయి ఎన్నో ఆర్థిక సమస్యలు తలెత్తినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

మాల మహానాడు కమిటీ బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు జి చెన్నైని ఈనెల 20న గ్రేటర్ హైదరా బాదులోనే ఆయన నివాసం నందు శనివారం మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌలు స్టేట్ మహిళ అధ్యక్షురాలు మంచే నాగమల్లేశ్వరి, వినుకొండ నియోజక వర్గం వైస్ ప్రెసిడెంట్ కారంపూడి మైనర్ బాబు, సీనియర్ నాయకుడు జార్జి, మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలోనే అన్ని జిల్లాలను పర్యటించి మాల మహానాడు కమిటీని బలో పేతం చేయాలని, మీరు యాక్టివ్‌గా పని చేయాలని కొన్ని సూచనలు సలహాలు మా జాతీయ అధ్యక్షులు మాకు చెప్పడం జరిగింది. రాష్ట్రంలో నలుమూలల తిరిగి ఈ కమిటీలు భర్తీ చేసి కమిటీ బలోపేతం చేయుట కొరకై ఆయనకు మాట ఇవ్వడం జరిగింది.

వడ్డెర సంఘం కమిటీలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గ వడ్డెర సంక్షేమ సంఘం వారు శనివారం ఎస్ఎస్పి కాలనీ నందుగల సాయి బాబా గుడి ఆవరణలో నియోజకవర్గ వడ్డెర సంఘం కొత్త కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు వేముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియో జకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బత్తుల నరసింహారావు, సెక్రటరీ బత్తుల శ్రీను, మేస్త్రి సెక్రెటరీ, జాయి ంట్ సెక్రెటరీ భక్తుల వెంకటస్వామి ట్రెజరర్, టౌన్ ఐదు మండలాలకు చెందిన ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలు రాబోవు ఐదు సంవత్సరాల కొనసాగుతాయని కమిటీ తీర్మానించింది అని వారు తెలిపారు.

ఏఎన్‌యూలో సెంట్రల్ యూనివర్సిటీ స్థాయి సౌకర్యాలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 48 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఒక సెంట్రల్ యూనివర్సిటీ స్థాయిలో సదుపాయాలు, అర్హతలు ఉన్నాయని వర్సిటీ అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం నాక్ ఏ గ్రేడ్ 3.46 సీజీపీఏ డ్యూయల్ మోడ్ స్కోరును సాధించిన సందర్భంగా శనివారం అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధర్ రావు, ఆచార్య సిద్దయ్య, ఆచార్య ప్రమీలరాణి, నాక్ డైరెక్టర్ ఆచార్య సంధ్యకోలే, ఓఎస్‌డీ ప్రొఫెసర్ సునీత, రెగ్యులర్, కాంట్రాక్ట్, అతిథి ఆధ్యాపకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ నాగరాజు, గంగాధర్ రావు, సిద్దయ్య, ప్రమీలరాణి, నాక్ డైరెక్టర్ సంధ్యాకోలే, దూర విద్యా కేంద్రం పరీక్షలకు ఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్‌లు మాట్లాడారు. గడిచిన 5 ఏళ్లలో విశ్వవిద్యాలయ అభివృద్ధి ర్యాంకులను సాధించిందని దేశవ్యాప్త గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంగా మన విశ్వవిద్యాలయం నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం వచ్చిన 3.46 స్కోర్‌ను నిలుపుకొని నిరంతరం వర్సిటీ అభివృద్ధికి పాటుపడి ఉన్నత శిఖరాల వైపు పైనుంచి సహకారం అందిద్దామని ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్, కాంట్రాక్టు, అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

KOLLIPARA NAGA VENKATA SATYA PAVAN NAVADEEP (Old Name), S/o. VENKATA KOTESWAR RAO, R/o. D.No.5-513/18 Geeta Residency, Flat No.302, NRT Center, Chilakaluripet Mdl, Palnadu Dist, Pin No.522616. I Have Changed My Name From **KOLLIPARA NAGA VENKATA SATYA PAVAN NAVADEEP (Old Name)** to **KOLLIPARA NVSP NAVADEEP (New Name)** Hence Forth Iam Being Caleed As **KOLLIPARA NVSP NAVADEEP** All Purpose